


Congratulations for two successful years for all our favorite web magazine KOUMUDI. I wish you good luck for many more years for our magazine.

***Sandhya Kakani***
***USA***

I sent my article 'maatrudevobhava' as a new year gift to my mother (my nephew is staying with them who has a computer).Thank you for giving me this wonderful opportunity!!
The New Year special issue of Koumudi is excellent and much above many contemporary magazines! I am surprised at the consistent good work and the effort with each issue to make it even better!!
Thank you for the literary feast!

***Varanasi Nagalakshmi***
***Hyderabad***

I have seen and read some stories yet to read all. Your issue is excellent and forerunner for magazines published in India. Indian magazines mix politics for public reaction. Mixing politics is waste and will not serve any purpose. Kudos to you.

***Mukku Venkatesh***
***ANDHRA SOCIAL & CULTURAL CLUB,CHENNAI, INDIA***

Thank you very much for sending January issue of "KOUMUDI". As usual the cover page is excellent with your illuminating poetry. You are competing with your self. I appreciate your superb idea of introducing novels in pdf format. I still remember, we used to stitch weekly novels to keep in our small library. I took them to Madras (almost a gunny bag). But while shifting to Hyderabad, with heavy heart, I sold them to old paper mart. Think there are a lot of people like me. It will be precious gift for them.

May BABA bless you.
***P.S.Narayana***
***Hyderabad***

I am thankful to you that I get every month Koumudi. I have been thinking of acknowledging and thanking for the same but could not do till now.
I am really envious about your energy in organizing such a nice magazine whilst you are totally busy so much other avocation. Your interest in literature is exemplary. I wish I could take more interest and assist you in your endeavor!

***Sriram Sastry Chembolu***
***Hyderabad***

Mee front pages chaala chaala goppaga untunnayi. This is one book which can be judged by its cover!

***Santhi Konda***
***USA***

I have been introduced to your web site by Sri.Kommuri Venkat ,son of Late Sri sambasivarao. Since yesterday,I have been browsing your site and immensely enjoyed .In fact Sankaranthi was very special to me because of this. Almost since 1958,I Have started reading Sri Kommuri Novels.Yugandhar ,Raju and Kathya are immortal creations.You have done a great thing by starting his works in your web.I have almost all his works except 24 Ghantalalo and Sundari. Pl. cover as many books of Sri Kommuri as possible. Wishing you and your team a very happy Makara Sankaranthi,

***Premkumar.V***
***Chennai***

First of all my heartfelt congratulations for all the initiative and pains being taken by SHRI KIRAN PRABHA garu & SMT. KANTI KIRAN garu.. While I was trying for some articles of Sri Gollapudi Marutirao garu in the internet this morning, I found the KAUMUDI link for his latest article. Secondly, on reading about late KOMMURI SAMBASIVA RAO garu, I was thrilled and have gone back to my memories of early 1970s wherein I was one among many who used read his novels while I was in college at Vizianagaram. An excellent article brought out by you. Thank you very very .. much.. Once again I congratulate you with all my sincerity for all the efforts being taken by you. Knowing about INTERNET telugu monthly magazine...for the first time today [in telugu] I felt very happy ; found Very very interesting.. hoping to get some more interesting articles likewise in your forthcoming issues about our the then TELUGU writers as one of your columns/items in the magazine on regular basis, if possi ble..With all BEST WISHES ..waiting eagerly to read some more articles in ur magazine...

*ఎస్.వి.జి.డి.రాయలు*
*పిట్స్‌బర్గ్*

కొత్తసంవత్సరం ముఖచిత్రం ఎలా ఉంటుందా అని ఎదురు చూసాం. జనవరి ముఖచిత్రం చూడగానే ఒక్కసారి సంక్రాంతికి మావూరు వెళ్ళి, పొగమంచులో తడిసిన అనుభూతి కలిగింది. కలర్ కాంబినేషన్, బ్యాక్ గ్రౌండ్‌లో తళతళ మెరిసే అందమైన కాలకన్య..! మాహాద్భుతమైన ఆనందాన్నిచ్చింది.

*కె.బి.పద్మలత*
*న్యూజెర్సీ*

రెండో పుట్టినరోజు సంచిక ముఖచిత్రం నుంచే ప్రత్యేకత కనిపించింది. ముఖ చిత్రానికి అనుగుణంగా రాసిన కవిత చాలా ఆలోచనాత్మకంగా ఉంది. ఆ దృశ్యాన్ని కొత్తసంవత్సరం రాకకి మీరు అన్వయించిన తీరు చాలా బావుంది. ముఖ్యంగా 'ఆలోచనలకు వృద్ధాప్యం లేనంతవరకూ - కాలకన్యది నిత్య యవ్వనమే' అన్న వాక్యం ఎంతో ఆకట్టుకుంది. కొత్త సంవత్సరం మొదటి రోజు ఇంత పోజిటివ్ ఔట్‌లుక్‌తో వచ్చిన కౌముదిని అందుకోవడం మాకు ఈ సంవత్సరమంతా ఇంత పోజిటివ్‌గా నడుస్తుందన్న నమ్మకాన్ని కలిగించింది.

*కొండవీటి శ్రీధర్*
*వెస్ట్‌కొవినా, కాలిఫోర్నియా*

మీరు ఎప్పుడూ చెబుతున్నట్లే పాఠకులకి ఎలా దగ్గరవ్వాలో మీకు బాగా తెలుసు. అందుకే ముఖ చిత్ర కవితని అంత భావ గర్భితంగా, మళ్ళీ మళ్ళీ చదివి పదిమందికీ వినిపించేలా కూర్చారు. హేట్స్‌ఫ్..!

*వేమూరి విశ్వేశ్వర శర్మ*
*అబుదుబాయ్*

పుట్టినరోజు పత్రికని నిజంగానే ప్రతిపేజీని ప్రత్యేకంగా తీర్చి దిద్దారు. రెండేళ్ళ క్రిందట మొదలైన కౌముది ప్రథమ సంచికకీ ఈ సంచికకీ వందరెట్ల అభివృద్ధి కనిపిస్తోంది వాసిలోనూ, రాసిలోనూ కూడా. గుది గుచ్చిన శీర్షికలని చూస్తుంటే మీరు పడుతున్న శ్రమ తెలుస్తోంది. ఎడిటర్ అంటే బెత్తం పట్టుకుని స్కూలంతా తిరిగే హెడ్మాస్టారు కాదనీ, అందరితో పాటు విరామమెరుగక పరిశ్రమించే కార్మికుడి లాంటి వాడనీ మీ ' కౌముది 'లోని ప్రతి ఆర్టికల్ నిరూపిస్తోంది. అంతర్జాలంలో ఇంత క్వాలిటీ సాహిత్యాన్ని అందిస్తున్న మీ కృషి వెనకనున్న సంకల్పం అద్వితీయం. మీరు ముఖచిత్రం మీదనే చెప్పినట్లు 'చల్లారని సంకల్పం ఉన్నంతవరకూ, అడుగడుగునా జయకేతనమే' అన్న మాట ముందుగా మీకే వర్తిస్తుంది. విజయీభవ..!

*అత్తలూరి ప్రశాంతి*

*న్యూఢిల్లీ*

జనవరి నెలలో ఆంధ్రజ్యోతి, సాక్షి పత్రికలలో అంతర్జాలపత్రికల గురించి వచ్చిన వ్యాసాలకి మన కౌముది ముఖ చిత్రాలనే ప్రముఖంగా వాడడం, ఈ ముఖ చిత్రాలకి గల పాఠకాదరణనీ, ఆకర్షణనీ నిరూపిస్తోంది. అందరిలో ఒక్కరిలా నిలబడేందుకు మీరు చేస్తున్న కృషి 'కౌముది' ప్రతి పేజీలోనూ కనిపిస్తోంది. కీపిటప్.

*ఎ.వి.కె.హరి*

*హైదరాబాదు*

నూతన సంవత్సర ప్రత్యేక సంచికలో ప్రతి కథా, సీరియలూ.. అన్నీ ప్రత్యేకంగానే ఉన్నాయి. మొదట్లోనే ప్రత్యేకంగా ప్రచురించిన కొమ్మూరి సాంబశివరావు గారి గురించిన వ్యాసం చాలా సమగ్రంగా క్యూరియస్‌గా ఉంది. మా నాన్నగారు తరచూ చెబుతుండేవారు కొమ్మూరి సాంబశివరావు గారి గురించి. ఐతే నేను పుస్తకాలు చదివే వయసొచ్చే సరికి వారి పుస్తకాలు అందుబాటులో లేవు. అలాంటిది వారిని గురించిన వ్యాసం ప్రచురించడమే కాక వారి నవలని కూడా సీరియల్‌గా ఇస్తున్నందుకు అందుకోండి మా ప్రత్యేక ధన్యవాదాలు.

*కారుమంచి సుధాశాంతి*

*కానెబ్రెరా, ఆస్ట్రేలియా*

నలభై ఏళ్ళ క్రిందట నేను విపరీతంగా చదివిన రచయిత శ్రీ కొమ్మూరి సాంబశివరావుగారు. ఆయన నవలలు చదవడమే కానీ ఆయన గురించిన ఎక్కువ వివరాలు ఎక్కడా చదవలేదు. ఈ నెలలో వారి గురించి ప్రచురించిన ప్రత్యేక వ్యాసం చదివి ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూసిన పెన్నిధి దొరికినంత ఆనంద పడ్డాను. నలభై సంవత్సరాల తరువాత ఎక్కడో అమెరికాలో ఉన్న ఇంటర్నెట్ పత్రిక కొమ్మూరి సాంబశివరావు గారి గురించి ఇంత వివరంగా వ్రాయడం నిజంగా ఇదొక ప్రత్యేకతే. మిమ్మల్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

*దుగ్గిరాల బసవయ్య*

*విజయవాడ*

'చావు తప్పితే చాలు' నవల కవర్ పేజీ చూడగానే మనసు కొన్ని దశాబ్దాలు వెనక్కి వెళ్ళింది. నేను హైస్కూలులో చదివేప్పుడు మా కజిన్ ఒకడు ఇంట్లో పాతిక రూపాయలు దొంగతనంగా తీసుకెళ్ళి, గుడివాడ నుంచీ నలభై పైగా డిటెక్టివ్ నవలలు కొనుక్కొచ్చాడు. వాటిని ఎక్కడ దాచాలో తెలీక నాకు ఇస్తే, నేను వాటిని మా అమ్మా నాన్నలకి తెలీకుండా మా ఇంట్లో అటకమీద దాచి రోజూ ఏదో వంకతో అటకమీదికెళ్ళి ఓ పుస్తకం చదువుతుండే వాడిని. వాటిల్లో మొదటి నవలే ఈ 'చావు తప్పితే చాలు' ఒక అధ్యాయం చదవగానే

ఒళ్ళంతా భయంతో చెమటలు పట్టేవి. కిందికి దిగగానే మా నాన్న గారు నన్ను చూసినప్పుడల్లా 'ఎందుకురా అలా వొణికి పోతున్నావ్? పైనేమన్నా పాము ఉందా?' అనేవాడు. ఏదో చెప్పి తప్పించుకునే వాడిని. అలా ముక్కలు ముక్కలుగా చదివి ఒక వారం రోజుల్లో ఈ నవల చదవడం పూర్తిచేసాను. ఇప్పుడు మళ్ళా  ముఖచిత్రం చూస్తూ చదువుతుంటే  ఆ రోజులు గుర్తొస్తున్నాయి. ఆ మధుర జ్ఞాపకాలని ఇప్పుడు అమెరికాలో మా మనవడితో పంచుకుంటున్నాను. మీ పరిశోధనాత్మక సంపాదకత్వ ప్రతిభకి నా జోహార్లు.

*రేబాల కరుణాకర్*

*డిట్రాయిట్*

డిటెక్టివ్ నవల గురించి వినడమే కానీ చదివే అవకాశం ఎప్పుడు రాలేదు. 'చావు తప్పితే చాలు' నవల ఎత్తుగడే ఎంతో బావుంది. భాష కూడ సులువుగా సరళంగా సాగుతోంది. పైగా రచయిత గురించి కూడా  ఈ సంచికలోనే వ్రాయడం మాకు చాలా ఆసక్తిని కలిగించింది. మళ్ళీ సంచిక ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తున్నాం

*ఎల్.కె.లక్ష్మీరాణి*

*ముంబయి*

మొత్తం ఏడు సీరియల్స్..! నాకు తెలిసినంతలో ఇంతవరకూ తెలుగు పత్రికా ప్రపంచంలో ఇన్ని సీరియల్స్ ఒకే సారి ప్రచురించిన పత్రిక నాకైతే తెలీదు. బహుశా మీదే రికార్డేమో. ఇప్పుడు ఒకదానికొకటి కన్ఫ్యూజ్ కాకుండ కథలు గుర్తు పెట్టుకోవడం ఒక ఛాలెంజ్ మాకు. ఐనా ప్రతి సీరియల్ నుంచీ లైబ్రరీకి లింక్ ఇస్తున్నారు కాబట్టి క్విక్‌గా వెనక్కి వెళ్ళి చదువుకోగలం లెండి. పాఠకుల సౌకర్యం గురించి, వారితో నిజంగా చదివించాలన్న తపనతో మీరు చేస్తున్న ప్రయత్నాలు మాకు నచ్చుతున్నాయి.

*శ్రీహరి,నరసింహ*

*బెంగుళూరు*

ఈ నెలలో మొదలైన సీరియల్స్ అన్నీ ఒక దానిని మించి ఒకటి సాగుతున్నాయి. గొల్లపూడి మారుతి రావు గారి 'వెన్నెల కాటేసింది' మళ్ళీ మమ్మల్ని ఆ రోజుల్లోని విజయనగరానికి తీసుకెళ్ళింది. ఆ రోజుల్లో నెమ్మదిగా సాగే ప్రేమ కథల నేపథ్యాన్ని కళ్ళకు కట్టినట్లు చూపిస్తోంది. ఆయన రాసిన ప్రతి సీన్ కళ్ళ ముందు కట్టినట్లు ఉండడం గొల్లపూడి గారి రచనల ప్రత్యేకత అనుకుంటాను. ఎంతైనా సినిమా రచయిత కదా.. ఇంత మంచి నవల అందిస్తున్నందుకు ధన్యవాదాలు

*గరికపాటి విశ్వేశ్వరం*

*గౌహతి,అసోం*

'వస్తాను నేస్తం' ఊహించని మలుపులు తిరుగుతోంది. ఎవరైనా తెలుగు నిర్మాతల దృష్టిలో పడితే మంచి చిత్రంగా రూపుదిద్దుకునే అవకాశం కనిపిస్తోంది. సంభాషణా శైలి కూడా సినిమా దృశ్యాలని తలపింపచేస్తోంది.

*విజయవాణి,అమల*

*కనెక్టికట్*

'విప్లవ్' గారి 'కిటికీలో ఆకాశం' ఎత్తుగడే కొత్తగా ఉంది. వీరు లోగడ రాసిన నవలలు చదివాను. టాలెంట్‌ని ఒక్కచోటికి చేర్చడానికి మీరు చేస్తున్న కృషి అమోఘం. 'కిటికీలో ఆకాశం'వచ్చే నెలలో చూపించ బోయే దృశ్యాలకోసం ఎదురు చూస్తుంటాం.

*ఏచూరి శ్రీవాణి, రాజమండ్రి*

‘కిటికీలో ఆకాశం‘ రచనా శైలి కొత్తగా ఉంది. మీరు సాధారణంగా రచయిత పరిచయం ప్రచురిస్తారు కదా. ‘విప్లవ్‘ గారి గురించిన వివరాలేమీ ఇవ్వలేదేమిటీ?

*గద్దె శివరామశర్మ*

*మాటుంగ, ముంబాయి*

*రచయిత అభ్యర్థన మేరకు ఆయన వ్యక్తిగత వివరాలేమీ ఇవ్వడం లేదు. -ఎడిటర్*

స్వాతి శ్రీపాద, మంథా భానుమతి గార్ల సీరియల్స్‌లో సస్పెన్స్ ఎలిమెంట్ లేకపోయినా స్మూత్‌గా చదివిస్తున్నాయి. దృశ్య చిత్రీకరణ, పాఠకులని పాత్రలతో పాటు వాతావరణంలోకి తీసుకెళ్ళడంలో రయిత్రులు నూటికి నూరు శాతం విజయం సాధించారు.

*బండ్ల జ్యోతిర్మయీ చౌదరి*

*ఫోల్సమ్, కాలిఫోర్నియా*

జనవరి సంచికలోని కథలన్నీ ఆలోచింపచేసేవిగా ఉన్నాయి. ‘ఎవరైతే ఏంటి‘ కథ ముగింపు అద్భుతంగా ఉంది. ‘ఎంగిలి హృదయం‘ కథ శైలి చాలా బావుంది. న్యూవేవ్ కథ చదువుతున్నట్లనిపించింది.

*చలసాని కృష్ణప్రసాద్*

*సింగపూర్*

‘వెన్నెల్లో ఓషధి‘ కథలో రచయిత్రి సమస్యని అన్నికోణాల్లోనూ చర్చించి చక్కని పరిష్కారాన్ని హృద్యంగా తెలియచేసారు. అలాగని అదేదో పాఠం చెప్పినట్లూ లేదు. చక్కగా రాసారు. రచయిత్రికి మా అభినందనలు.

*రాచకొండ సత్యమూర్తి*

*సికింద్రాబాద్*

ప్రతి నెలా మీరు ప్రచురిస్తున్న అనువాద కథలు తమిళంలోని ఉత్తమ సాహిత్యాన్ని మాకు అందిస్తున్నాయి. మీరు తమిళ కథలు చదివి ఎంపిక చేస్తున్నారా లేక రచయిత్రే రాసి పంపిస్తున్నారా? ఎన్నో కథలు చదివి ఉత్తమమైన వాటిని ఎంపిక చేసినట్లుంటోంది అనువాద కథల క్వాలిటీ చూస్తుంటే.

*వై.వి.ఎస్.రాములు*

*వరంగల్*

*ఆ ఘనత అంతా అనువాద రచయిత్రి గౌరి గారిదే -ఎడిటర్*

వందేళ్ళ క్రిందట వచ్చిన గురజాడ గారికథ అద్భుతంగా ఉంది. సీరియస్ విషయాన్ని ఎంతో హిలేరియస్ గా చెప్పారు. గురజాడ గారికి మేమిప్పుడు కితాబు ఇవ్వాల్సిన అవసరం లేదుకానీ వందేళ్ళ క్రిందటే కథనంలో ఆయన అనుసరించిన స్క్రీన్ ప్లే టెక్నిక్ మాత్రం అద్భుతం. ముఖ్యంగా మనవాళ్ళయ్య గుండం తొక్కకుండా తప్పించుకునేందుకు వేసిన ఎత్తులు, పై ఎత్తులూ సస్పెన్స్ సినిమా క్లైమాక్స్‌ని తలపింపచేసాయి. ఇంతచక్కటి కథని అందునా వందేళ్ళ క్రిందటి చారిత్రాత్మక కథని అందించిన కౌముది బృందానికి అభినందనలు.

*డి.బి.కృష్ణారావు*

*పూనా*

'మొదటి సినిమా' శీర్షికలో ఇంద్రగంటి మోహనకృష్ణ గారి పరిచయం చాలా ఆసక్తికరంగా ఉంది. ముఖ్యంగా ఆయన గ్రహణం సినిమాని పది లక్షలలోపు బడ్జెట్‌తో తీసారని తెలుసుకుని ఆశ్చర్యపోయాము. డెఫినెట్‌లీ హి ఈజ్ వన్ ఫ్ ది మోస్ట్ ప్రోమిసింగ్ డైరెక్టర్స్ ఆఫ్ టుడే వియ్ విష్ హిం ఆల్ ది బెస్ట్.

*నగరం సత్యమూర్తి*

*హైదరాబాదు*

వారణాసి నాగలక్ష్మి గారు వ్రాసిన 'మాతృదేవోభవ' మమ్మల్ని వాళ్ళ ఊరికి తీసుకెళ్ళింది. దృశ్యాలన్నీ కళ్ళకి కట్టినట్లు రాసారు. మీరు ప్రవేశపెట్టిన ఈ శీర్షిక చాలా హృయంగమం గా వుంది. ప్రతినెలా ఒక 'అమ్మ' గారి గురించి చదవడం 'అమ్మ' అనే పదానికి నిజమైన అర్థాన్ని తెలియచేస్తోంది. ఒక్కో మాతృమూర్తీ ఒక్కో అమృతమూర్తి. అందరికీ నా ప్రణామాలు

*కనుమూరి వీణాధరి*

*కోల్కటా*

చిట్టెన్‌రాజు గారు మళ్ళీ తన 'కాకమ్మ' కథలతో మా ముందుకి రావడం బావుంది. ఎక్కడా పదును తగ్గని వారి హాస్య గుళికలు నిజంగా మాకు అమృత గుళికలే. కేవలం మేము చదివి నవ్వుకోడానికే కాక పదిమందికీ వినిపించడానికి కూడ బావుంటున్నాయి. ఈ నెల ఎపిసోడ్ లో అంజలీ దేవి, నాగేశ్వరరావు పేర్లతో కాకుల్ని పిలిచిన సంఘటన బావుంది. ప్రతి నెలా 'కౌముది' రాగానే ముందుగా చదివేది ఇదే ఆర్టికిల్.. రాజు గారికి శుభాభినందనలు.

*ఎ.కె.రాజారామ్*

*మినియాపోలిస్*

శ్రీనివాస ఫణికుమార్ గారి కథలు అక్కడక్కడా చదవడమే కానీ ఇంత చక్కటి హాస్యం రాస్తారని ఇంతవరకూ తెలీదు. ఇంటర్నెట్ కాలంలో వచ్చేసిన ఇన్‌స్టెంట్ అభిప్రాయాల మీద పేరడి బావుంది. వచ్చే నెలలో కూడా ఇంత పదునైన హాస్య ప్రహసనాలు వీరి కలం నుంచీ వెలువడుతాయని ఆశిస్తున్నాం

*టి.రంగారావు*

*షికాగో*

ఈ నెల మొదలైన అగ్రహారం కథలు శీర్షిక బావుంది. ఇలా నొస్టాల్జిక్ ఆర్టికిల్స్ తోటే మా మనసులు దోచుకుని మమ్మల్ని 'కౌముది'కి కట్టి పడేస్తున్నారు. అరుగుమీద సత్యం గారు చదువుతున్నంతసేపూ నేను మావూళ్ళో ఉన్నట్లే ఫీలయ్యాను.

*కోటంరాజు భద్రాది*

*కెనడా*

రమణిగారు కాలమ్ దాటని కబుర్లలో చక్కటి పాయింట్‌ని చాలా చక్కగా విశ్లేషించారు. నిజంగానే టి.వి. చూస్తున్నంతసేపూ ఆ పిల్లల గురించి పొగుడుకుంటామే కానీ వాళ్ళ మానసిక సంఘర్షణ గురించీ, వాటితో ముడిపడిన మిగతా సాంఘిక సమస్యల గురించీ ఎక్కువ ఆలోచించము. బ్యాక్ గ్రౌండ్ విశేషాలతో సహా అనేక వివరాలు అందించిన రమణి గారికి కృతజ్ఞతలు.

*డి.బి.కృష్ణప్రియ*

*కార్సన్ సిటీ, నెవడా*

